ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 27.8 । కనిష్ఠం 14.6
కామారెడ్డి జిల్లా వార్తలు
5
గురువారం 28 నవంబరు 2024



ఎల్లారెడ్డిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

ఎల్లారెడ్డి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం 'తరగని శక్తి వనరులు' అనే అంశంపై 8, 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన సాహిత్య ప్రథమ స్థానం, అడవి లింగాల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని నాగలక్ష్మికి ద్వితీయ స్థానం, ఆదర్శ పాఠశాల విద్యార్థిని అక్షరకు తృతీయ స్థానం లభించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎ.వెంకటేశం తెలిపారు.



బడా బాబుల గుప్పిట్లో.. అసైన్డ్ భూములు!

కామారెడ్డి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కోట్లు విలువ చేసే అసైన్డ్‌మెంట్ భూములు బడాబాబుల గుప్పిట్లోనే ఉన్నట్లు ఆయా శాఖల రికార్డుల ద్వారా తెలుస్తోంది. జుక్కల్ మండలంలోని జాతీయ రహదారి సమీపంలో సుమారు 30 ఎకరాలకు పైగా అసైన్‌మెంట్ భూమి స్థానికంగా ఉండే ఓ ప్రజాప్రతినిధితో పాటు మరికొందరి కబ్జాలో ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ భూమికి సంబంధించి నకిలీ పాస్ పుస్తకాలు సైతం సృష్టించినట్లు సమాచారం. అదేవిధంగా భిక్కనూరు మండలం జంగంపల్లి జాతీయ రహదారి సమీపంలో 16 ఎకరాలు అసైన్డ్‌మెంట్ భూముల్లో పెద్దలు పాగా వేయడమే ఇందుకు నిదర్శనం. ఈ బడాబాబులకు రెవెన్యూలోని కొందరు అధికారులు సహకరించడంతో పేదల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎన్‌ఓసీలు పొందినట్లు తెలిసింది. ధరణి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కబ్జాదారులు రూ.కోట్లాది విలువైన అసైన్డ్ భూములను అప్పనంగా కాజేసి దర్జాగా అందులో వెంచర్లు చేసి విచ్చలవిడి అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు.

గత ప్రభుత్వాల్లో లక్షల ఎకరాల్లో భూ పంపిణీ

జిల్లాలో భూమిలేని నిరుపేదలకు గత ప్రభుత్వాలు అసైన్డ్‌మెంట్ భూములను పంపిణీ చేసి సాగు చేసుకునేందుకు అందించారు. ఇలా జిల్లాలో సుమారు 1.37 లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్‌మెంట్ భూములకు పేద రైతులకు పంపిణీ చేసినట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. బీసీ వర్గాలకు 65,933 ఎకరాల్లో 43,503 మంది లబ్ధిదారులకు అసైన్డ్ భూములను పంపిణీ చేయగా, ఎస్‌టీలకు 22,709 ఎకరాల్లో 11,726 మంది లబ్ధిదారులకు, ఎస్‌సీలకు 31,110 ఎకరాల అసైన్డ్‌మెంట్ భూములను 22,921 మంది లబ్ధిదారులకు, మైనార్టీలకు 9,470 ఎకరాలు, 2,575 మంది లబ్ధిదారులకు, ఇతర వర్గాలకు 9,470 ఎకరాలు 5,736 మంది లబ్ధిదారులకు అసైన్డ్‌మెంట్ భూములను పంపిణీ చేశారు.

పెద్దల చేతిలో 46 వేల ఎకరాల అసైన్డ్‌మెంట్ భూములు

కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ రెవెన్యూ డివిజన్‌ల పరిధిలో 1.37లక్షల పైగా 87,685 మంది నిరుపేద రైతులకు పంటల సాగుకు అసైన్డ్‌మెంట్ భూములను గతంలో పంపిణీ చేశారు. ఇందులో 46వేల ఎకరాల అసైన్డ్‌మెంట్ భూములు అన్యాక్రాంతం అయినట్లు ఇప్పటి వరకు నిర్వహించిన పలు సర్వేల్లో వెల్లడైంది. కబ్జా అయిన భూములన్నీ బడాబాబుల చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది. భూ దస్త్రాల ప్రక్షాళనలో అసైన్డ్‌భూముల సమగ్ర వివరాలను సమీకరించారు. అవి ఎవరి చేతిలో ఉన్నాయనే వివరాలతో పాటు ఎవరికి కేటాయించారనే సమాచారం సేకరించి వాటిని 23(ఎ)లో నమోదు చేశారు. అయినప్పటికీ పేదలకు కేటాయించిన భూములు చాలా వరకు బడాబాబుల చేతిలోనే ఉన్నట్లు నిర్ధారణ అవుతుంది. చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని అధికారులకు మామూళ్లు ఇచ్చి బడాబాబులు అసైన్డ్‌మెంట్ భూములకు ఎన్‌వోసీలు తెచ్చుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎన్‌వోసీలు వచ్చిన తర్వాత ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ దందా మొదలెడుతున్నారు. జిల్లాలోని పట్టణ శివారులతో పాటు మండలాల్లోని భూముల విలువలు అమాంతంగా పెరిగిపోయాయి. దీంతో కబ్జాదారులు, బడాబాబుల కన్ను అసైన్డ్‌మెంట్, కబ్జా భూములపై పడుతోంది.

- జిల్లాలో 46వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు అన్యాక్రాంతం
- కబ్జా అయిన అసైన్డ్‌మెంట్ భూముల్లో రియల్ దందా
- వెంచర్లుగా మార్చి ప్లాట్లుగా మార్చిన వైనం
- అధికారులను మచ్చిక చేసుకుని ఎన్‌వోసీలు పొందిన పరిస్థితి
- జిల్లాలో గతంలో 1.37లక్షల ఎకరాల అసైన్డ్ భూములు పేద రైతులకు పంపిణీ

నిబంధనలకు విరుద్ధంగా 24 ఎన్‌ఓసీలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త రెవెన్యూ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత పట్టణాలు, మండల కేంద్రాలు, నిర్దేశిత పంచాయతీలకు 5 కిలో మీటర్ల పరిధిలోని ప్రభుత్వ భూములకు ఎన్‌ఓసీల జారీపై నిషేధం ఉంది. జిల్లాలో 2020-21 ఆర్థిక సంవత్సరంలో 82.14 ఎకరాలకు 18 ఎన్‌ఓసీలు జారీ చేయగా 2021-22లో 126.22 ఎకరాలకు 34 ఎన్‌ఓసీ పత్రాలను అధికారులు జారీ చేశారు. ఇందులో సుమారు 24 ఎన్‌ఓసీలు నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసినవేనని తెలుస్తోంది. భూములు సాగు చేసుకుంటున్న అసైన్డ్ దారులు పదేళ్ల తర్వాత ఎన్‌ఓసీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. రెవెన్యూ, నీటి పారుదల, పంచాయతీరాజ్ రోడ్లు భవనాల శాఖ భూగర్భ జలాలశాఖ, గనుల శాఖ అధికారులతో కూడిన డిస్ట్రిక్ లెవల్ కమిటీ దరఖాస్తులు పరిశీలించి సీసీఎల్ఏకు సిఫారస్ చేయాల్సి ఉంటుంది. అక్కడ నుంచి ఆమోదం లభిస్తేనే ఎన్‌ఓసీ జారీచేసే వీలుంటుంది. కానీ ఇవేవి లేకుండా 24 ఎన్‌ఓసీలు జారీ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అడ్డదారుల్లో ఎన్‌వోసీలు పొందిన వైనం

జిల్లాలో పలు పట్టణాల్లో, గ్రామాల్లో ప్రభుత్వ అసైన్డ్‌మెంట్ భూముల విషయంలో అక్రమార్కులు ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని తప్పుడోవ పట్టించి ఎన్‌వోసీలు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అసైన్డ్, ఖాళీ స్థలాలు కనబడితే చాలు పలువురు అక్రమార్కులు, నేతలు గద్దల్లా వాలుతూ రోజుల వ్యవధిలోనే

(మిగతా 8వ పేజీలో)

కాలుష్యపు కోరల్లో ఎల్లారెడ్డి

- ఎల్లారెడ్డి పట్టణ నడి బొడ్డున ఉన్న రైస్‌మిల్లులతో తంటాలు
- వడ్ల పొల్లు, కాలుష్యంతో శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు
- రైస్‌మిల్లులను పట్టణ శివారులకు తరలించాలంటున్న ప్రజలు



7

దళారుల దోపిడీ

- ప్రైవేట్ వ్యాపారులు, దళారులు పత్తి ధరను తగ్గిస్తున్న వైనం
- బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ పత్తి రూ.6,500లు మాత్రమే
- మద్దతు ధర కంటే రూ.1000 తక్కువకు కొనుగోలు చేస్తున్న దళారులు

7



ప్రభుత్వ కార్యాలయాల్లో లంచావతారులు

- ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి అక్రమాలు
- చేయి తడిపితేనే పనులు.. దళారులతో బేరసారాలు
- జలగల్లా ప్రజలను పట్టి పీడిస్తున్న కొందరు ప్రభుత్వ అధికారులు



7

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని సరంపల్లి వద్ద గల తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను, కళాశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్య, మంచి భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని తెలిపారు. అలాగే నీటి పైప్‌లైన్ లీకేజీలను సరి చేయాలని సూచించారు. స్టోర్‌రూంలను పరిశీలించి స్టాక్ ఎంట్రీ నమోదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు హ్యాండ్ వాష్ చేసుకోవడానికి సబ్బులను ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్‌లోని మెస్ కమిటీ ప్రతిరోజూ చేసే వంటలను పరిశీలించాలని అన్నారు. పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రజిత, ప్రిన్సిపాల్ అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

మాతాశిశు మరణాలను అరికట్టాలి

మాతాశిశు మరణాలను అరికట్టాలని, క్షేత్రసిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మాతా శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన మరణాలు నివారించగలిగినవి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన రాహిత్యం వల్ల సంభవించాయని తెలిపారు. ఇకముందు జరిగే మాతాశిశు మరణాలకు సంబంధించిన నివేదికలను ఏ రోజుకారోజు జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఫీల్డ్‌లోనే ఉండాలని తెలిపారు. మాతాశిశు మరణాలు సంభవించకుండా సూపర్‌వైజర్‌లు, ఆశ, ఏఎన్ఎంలు, మల్టీలెవల్ హెల్త్ ప్రొవైడర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయబడవు

ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టివేసిందని, ఈవీఎం ట్యాంపరింగ్‌పై పిటీషనర్ చేసిన వాదనలను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీ.బీ వరాలేలతో కూడిన ధర్మాసనం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తిచూపిందని తెలిపారు.

ప్రధాని నరేంద్రమోదీని కలిసిన కామారెడ్డి ఎమ్మెల్యే



ప్రధాని మోదీని కలిసిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి టౌన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రధాని నరేంద్రమోదీని బుధవారం ఢిల్లీలో కలిశారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సైతం ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. కీలకమైన రాష్ట్ర సమస్యలు, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు అవకాశాలపై ప్రధానితో చర్చించామని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణకు చెందిన 18 మంది బీజేపీ ప్రతినిధులు ప్రధాన మంత్రితో సమావేశం కావడం రాష్ట్ర అభివృద్ధి పథకాన్ని బలోపేతం చేయడం, కీలకమైన ప్రాంతీయ సమస్యలను పరిష్కరించేలా దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు.

మెరుగైన వైద్యం అందిస్తున్నాం

ఇంటర్వ్యూ

- సీజనల్ వ్యాధులపై అన్ని పీహెచ్‌సీలను అప్రమత్తం చేశాం
- ఆసుపత్రుల్లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం
- చలి తీవ్రతతో అనారోగ్యానికి గురవుతున్న చిన్నారులు, వృద్ధులు
- విచ్చలవిడి వైద్యానికి చెక్ పెట్టడంతో పాటు నిఘా ఉంచాం
- ప్రైవేట్ ఆసుపత్రుల్లో వసూలు చేస్తున్న ఫీజులపై దృష్టి
- ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌వో చంద్రశేఖర్

కామారెడ్డి టౌన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, వైద్యసిబ్బంది లేని చోట వైద్యులను, సిబ్బందిని నియమించి సేవల్లో జాప్యం జరగకుండా చూస్తున్నామని జిల్లా ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌వో (డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్) చంద్రశేఖర్ అన్నారు. సీజనల్ వ్యాధులపై అన్ని పీహెచ్‌సీలను అప్రమత్తం చేశామని, చలి తీవ్రత పెరుగుతుండడంతో చిన్నారులు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతుండడంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు వాటికి వసూలు చేస్తున్న ఫీజులపై దృష్టి సారించామని తనిఖీలను ముమ్మరం చేస్తున్నామని బుధవారం 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో డీఎంహెచ్‌వో పలు అంశాలను వివరించారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలోని వైద్యఆరోగ్యశాఖ పరిధిలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయి?

డీఎంహెచ్‌వో : జిల్లాలో మొత్తం 20 పీహెచ్‌సీలు, 1 అర్బన్ పీహెచ్‌సీ, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రాలు 2, ఆరోగ్య ఉప కేంద్రాలు 169, బస్తీ దవాఖానాలు 4, పల్లె దవాఖానాలు 106 ఉన్నాయి. మూడు సీహెచ్‌సీలు గతంలో ఉన్నప్పటికీ ప్రస్తుతం వైద్యవిధాన పరిషత్ పరిధిలోకి మార్చారు.

ఆంధ్రజ్యోతి: ఆయా ఆసుపత్రుల్లో వైద్యసిబ్బంది కొరత ఉందా? ఉంటే ఏ విధంగా సిబ్బంది కొరతను అధిగమిస్తున్నారు?

డీఎంహెచ్‌వో : జిల్లాలోని అవసరం మేరకు ఇద్దరి నుంచి ముగ్గురు వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్‌టెక్నీషియన్‌లు, ఫార్మాసిస్టులు ఉండాలి. కానీ అనుకున్న మేర వైద్య సిబ్బంది లేకపోవడంతో ఒక్కో పీహెచ్‌సీకి ఒక వైద్యుడు చొప్పున కేటాయించి సేవలు అందిస్తున్నాం. స్టాఫ్ నర్సులు తక్కువగా ఉన్నారు ఆ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ కూడా చేస్తున్నాం త్వరలోనే పూర్తిస్థాయిలో స్టాఫ్ నర్సులు అందుబాటులోకి రానున్నారు. ఇక ల్యాబ్ టెక్నీషియన్‌లు, ఫార్మాసిస్ట్‌లకు సంబంధించి ఇబ్బందులు లేవు.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఏమైన నమోదవుతున్నాయా?

డీఎంహెచ్‌వో : గతనెల వరకు ప్రజలు డెంగ్యు, మలేరియా, చికెన్ గున్యాలాంటి వ్యాధుల భారిన పడ్డారు. ప్రస్తుతం ఆ వ్యాధులు తగ్గుముఖం పట్టాయి. కానీ శీతాకాలం ప్రారంభం కావడంతో చలి తీవ్రత రోజురోజుకూ పెరిగిపోవడంతో చిన్నారులు, వృద్ధులు వ్యాధుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా న్యూమోనియా వ్యాధి, వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. చలి తీవ్రత ఉంటే ఈ వ్యాధి భారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చిన్నారులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తు ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు పంపకుండా చూసుకోవాలి. వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు చలికి బయటకు రాకుండా ఉంటేనే మంచిది. అపరిశుభ్రతతో కూడిన, చల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎప్పటికప్పుడు వేడిగా ఉండే ఆహారానికే ప్రాధాన్యతను ఇవ్వాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో విచ్చలవిడిగా వైద్యం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దానిపై ఏం చర్యలు తీసుకున్నారు?

డీఎంహెచ్‌వో : జిల్లాలో కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు వైద్యం పేరుతో విచ్చలవిడిగా వైద్యం అందిస్తున్నారని సమాచారం రావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించి విచ్చలవిడి వైద్యానికి ఇప్పటికే చెక్‌పెట్టడంతో పాటు నిఘా ఉంచాం. ఆర్ఎంపీ, పీఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్సను మాత్రమే చేయాలని సూచించాం. ఇష్టారీతిన వైద్యం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు సైతం జారీ చేశాం. ప్రోగ్రాం ఆఫీసర్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు.



చంద్రశేఖర్, ఇంచార్జ్ డీఎంహెచ్‌వో

ఆంధ్రజ్యోతి: ప్రైవేట్ ఆసుపత్రుల్లో సేవలకు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వాటి నివారణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

డీఎంహెచ్‌వో : జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు చేశాం. ఏఏ వైద్యానికి ఎంత డబ్బులు వసూలు చేస్తున్నారనేది రిసెప్షన్ కౌంటర్ వద్ద ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని సూచించాం. నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశాం. ఆసుపత్రుల అనుమతులను సైతం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోనే పరిశీలించి అనుమతులను జారీ చేస్తున్నాం.


లిఫ్ట్ పనులను పరిశీలిస్తున్న మాజీ జడ్పీ ఛైర్మన్ విఠల్‌రావు

లిఫ్ట్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

● జడ్పీ మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

మాక్లూర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): లక్మాపూర్ వద్ద నిర్మిస్తున్న అలీసాగర్, గుత్ప ఎత్తిపోతల పథకం పనులను బుధవారం - జడ్పీమాజీ ఛైర్మన్ దాదన్న గారి విఠల్ రావు పరిశీలించారు. ముల్లంగి గ్రామంలోని పంట పొలాలకు నీరందిం చేందుకు నిర్మి స్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రబీ సీజన్ వరకు ముల్లంగి గ్రామంలోని పంట పొలాలకు నీరందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆయన వెంట అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

నేడు అంకాపూర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆర్మూర్‌రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం అంకాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఆపరేషన్ ఏడీఈ జి. కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అంకాపూర్ ఫ్రీడర్, మునిపల్లి ఫిడర్‌లో లైన్ స్విఫ్టింగ్ కాస్ట్ వర్క్ పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

క్షత్రీయ ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ గుర్తింపు

ఆర్మూర్‌రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని క్షత్రీయ ఇంజనీరింగ్ కళాశాలకు నేషనల్ అసెస్మెంట్ అండ్ అకాడేషన్ కౌన్సిల్ (న్యాక్) నుంచి ఏ గ్రేడ్ గుర్తింపు లభించినట్లు క్షత్రీయ విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాక్ అకాడేషన్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పన, వనరుల సమీకరణ, రికార్డుల నిర్వహణను సక్రమంగా నిర్వహించామన్నారు. ప్రతిష్టాత్మకమైన న్యాక్ గుర్తింపు రావడం గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ కళాశాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ, కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, ప్రిన్సిపాల్ ఆర్‌కె. పాండే, తదితరులు పాల్గొన్నారు.

కళాశాల హాస్టల్ తనిఖీ

ఆర్మూర్‌రూరల్, నవంబరు27 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని బీసీ కళాశాల హాస్టల్‌ను బుధవారం మండల విద్యాధికారి రాజగంగారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాలలో పరిశుభ్రత, ముడిసరుకుల నాణ్యత, మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. హాస్టల్‌ను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పిల్లలకు నాణ్య మైన భోజనం అందించాలని, భోజనం చేసే సమయంలో పరిశుభ్రత పాటించాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అర్చనకు సూచించారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఈవో రాజగంగారాం సూచించారు.


బీసీ కళాశాల హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న ఎంఈవో రాజగంగారాం

ఎరువులను ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలి

కోటగిరి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎరువులను ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని పొతంగల్ వ్యవసాయ అధికారిణి నిశిత సూచించారు. పొతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం సహకార సంఘాల కార్యదర్శులు, ప్రైవేటు డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. డీఏపీ, యూరియా రైతులకు సరిపడ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. మందుల విక్రయాలకు లింకు పెట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి పత్రాలు లేని వాహనాల సీజ్

రెంజల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): సరైన పత్రాలు లేకుండా వాహనాలను రోడ్లపై నడపరాదని బోధన్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని సాటాపూర్‌లో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్‌ఐ సాయన్నతో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. అనుమతి పత్రాలు లేకుండా తిరుగుతున్న 6వాహనాలతో పాటు రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందని వారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని లేకపోతే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు తప్పనసరిగా లైసెన్స్‌తో పాటు వాహన ధృవీకరణ పత్రాలు కలిగిఉండాలని సూచించారు. లేనియెడల జరిమానలు విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రవికుమార్ ఉన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్

నాగంపేట గ్రామ శివారులో..

ముప్కాల్: మండలంలోని నాగంపేట్ గ్రామశివారులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఆర్‌ఐ రవి తెలిపారు. ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌లో సీజ్ చేసినట్లు తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోటగిరి, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మంజీర నది ప్రాంతంలో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం రాత్రి తహసీల్దార్ మల్లయ్య పట్టుకున్నారు. వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నవీపేటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవీపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాసర రోడ్డులో ఉన్న మూసి ఉన్న దాబా సమీపంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడని ఎస్సై వినయ్ తెలిపారు. మృతుడు రంగు రంగుల గీతల గల షర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, మృతుడికి 45 నుంచి 50సంవత్సరాల వయసు ఉంటుందని, అతడు అతి చలిని తట్టుకోలేక మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్‌ఐ తెలిపారు.

నూతన ఎంపీడీవోగా నరేష్ ఆనంద్

ముప్కాల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ము ప్కాల్ మండల కేంద్రం లోని మండల పరిషత్ కా ర్యాలయానికి నూతన మండల పరిషత్ అధి కారిగా నరేష్ ఆనంద్ బది లీపై వచ్చి బుధవారం బాధ్య తలు చేపట్టారు. గతంలో విధులు నిర్వహించిన ముజాఫర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెం దడం తో ఆయన స్థానంలో నరేష్ ఆనంద్ బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎంపీవో ఎండి.గౌస్ మోహినోద్దీన్ ఇన్‌చార్జీ ఎంపీడీవోగా బాధ్యతలో ఉండగా నూతనంగా వచ్చిన నరేష్ ఆనంద్‌కు ఎంపీడీవో బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నరేష్ ఆనంద్‌ను కార్యాలయ సిబ్బంది అభినందించారు.


నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నరేష్ ఆనంద్‌ను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

'బాల్ వివాహ్ ముక్త్ భారత్'పై అవగాహన


మోస్రాలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు


బోధన్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మోస్రా, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): చందూర్, మోస్రా మండల కేంద్రాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 'బాల్‌వివాహ్ ముక్త్ భారత్'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిశు సంక్షేమ శాఖ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ జోత్స్న దేవి మాట్లాడుతూ.. ఆడబిడ్డలకు 18సంవత్సరాలు, అబ్బాయిలకు 21సంవత్సరాలు పూర్తయిన తర్వాత పెళ్లి చేయాలని అన్నారు. చిన్న వయసులో పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహలు జరిగితే 1098నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో బాల్ వివాహ్ ముక్త్‌పై ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ఉమ్మడి వర్ని మండ పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వినోద, చందూర్, మోస్రా మండలాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బాల్య వివాహాల నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని ఐసీడీఎస్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా బాల్య వివాహాల నియంత్రణపై బుధవారం బోధన్‌లో అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ జూనియర్ కళాశాల హైస్కూల్ ఆవరణ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత జిల్లా మిషన్ సమన్వయకర్త పిట్ల స్వప్న మాట్లాడుతూ.. బాల్య విహాహల వల్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఇన్‌చార్జి రాధిక, సూపర్‌వైజర్ ఆసియా, గోపిలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ బాల్‌చందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్పల్లి: బాల్ వివాహ ముక్త్ భారత్‌పై బుధవారం మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ మాలతి, ఎస్సై రామకృష్ణ, ఎంపీడీవో బాలకృష్ణ, మండల వైద్యాధికారి మైనికలు మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చట్టరీత్య నేరామని, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. బాల్య వివాహాల వల్ల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధి, భవిష్యత్‌లో అటంకం కలుగుతుందని వారు వివరించారు. విద్యార్థులు తమ తమ కుటుంబాల్లో బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్థాలను సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి సుమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత, విద్యార్థులు, అంగన్‌వాడి టీచర్‌లు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల కేంద్రంలోని ఎడపల్లి గ్రామ శివారులో గల బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, పోక్సో చట్టం, చరవాణి దర్వినియోగం. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి తహసీల్దార్ ధన్వాల్, ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ రాణి, చైల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ హెల్ప్‌లైన్ సూపర్ వైజర్ సాయి కిరణ్, పాఠశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి

భీమ్‌గల్‌రూరల్, నవంబరు27(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ అన్నారు. భీమ్‌గల్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం మండల మండల పరిషత్ కార్యాలయంలో టీఎన్‌జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు అందరు సంఘటితం కావాలని ఉద్యోగుల సమస్యల కోసం జిల్లా కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని, సమస్యలను రెండు, మూడు రోజుల్లో విడతల వారీగా పరిష్కరం చేస్తామన్నారు. ఈసందర్భంగా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై భీమ్‌గల్‌కు వచ్చిన సందర్భంగా సుమన్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం లింబాద్రిగుట్ట ఆలయంలో లక్ష్మీనర్సింహునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి సుంకరి దినేష్, బాలు, సలహాదారుడు వనమాల సుధాకర్, కుంట శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు జిల్లా కబడ్డి జట్టు ఎంపిక

ముప్కాల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవి ఇండోర్ స్టేడియంలో నిజామాబాద్ జిల్లా బాలికల కబడ్డీ జట్టు ఎంపిక చేయనున్నట్లు జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధానకార్యదర్శి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్‌కార్డు, 75కిలోల బరువు ఉన్న బాలికలు ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమిని సందర్శించాలని తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జట్టు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

తప్పులు లేకుండా ఎంట్రీచేయాలి

కమ్మర్‌పల్లి, నవంబరు 27: డాటా ఎంట్రీని తప్పులు దొర్లకుండా చేయాలని కమ్మర్‌పల్లి మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీవో సాయగౌడ్ కంప్యూటర్ ఆపరేటర్లను ఆదేశించారు. కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామాలకు సంబంధించిన సర్వే డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాటా ఎంట్రీ ప్రక్రియపై ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. మండలవ్యాప్తంగా 12 వేల 6 వందల ఇళ్ల సర్వే జరిగిందని ఇందులో గత మూడు రోజులుగా డాటా ఎంట్రీ నిర్వహిసున్నారని, వారికి ఇంతకు ముందే తగిన శిక్షణ ప్రకారం రోజువారి 130 మంది కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా డాటా ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతున్నదని ఎంపీడీవో తెలిపారు. బుధవారం సాయంత్రం వరకు 10 వేల 7 వందల ఇండ్ల సర్వే ఎంట్రీ పూర్తయిందని ఎంపీడీవో తెలిపారు. వంద శాతం డాటీ ఎంట్రీ పూర్తికి సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డీఆర్‌డీఏ వెంట ఎంపీడీవో రాజా శ్రీనివాస్ తహసీల్దార్ ఎం అంజనేయులు, ఎంపీఎం కుంట గంగారెడ్డి, ఏపీవో విద్యానంద్ మండలస్థాయి అధికారులుఉన్నారు

ఇసుక ట్రాక్టర్ ఢీ.. ఒకరికి గాయాలు

బోధన్‌రూరల్,నవంబరు27(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ శివారులోని బైపాస్ రోడ్డు వద్ద ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఢీకొన్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మంజీర నది నుండి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ బుధవారం బోధన్ పట్టణ శివారులోని బాబా గార్డెన్ వద్ద రాంపూర్ గ్రామానికి చెందిన సతీష్‌ను ఢీకొన్నది. ఈ ఘటనలో సతీష్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చెకుముఖి పోటీలకు కోటగిరి విద్యార్థులు

కోటగిరి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకిముఖి జిల్లాస్థాయి పోటీలకు కోటగిరికి చెందిన శ్రీవేద పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. కోటగిరి మండల కేంద్రంలో వారం రోజుల క్రితం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు చెకిముఖి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో శ్రీవేద పాఠశాలకు చెందిన ఐషర, వైష్ణవి, ప్రతాప్‌లు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎస్ఎస్ఆర్ డీజీ పాఠశాలలో ఈ పోటీలలో జరుగనున్నాయి. మండల స్థాయిలో ప్రతిభకనబర్చిన విద్యార్థులను పలువురు అభినందించారు.

లిఫ్ట్ సమస్యలను పరిష్కరించాలి

డొంకేశ్వర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): లిఫ్ట్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దత్తాపూర్ ఎత్తిపోతల పథకం కమిటీ సభ్యులు బుధవారం ఇరిగేషన్ డీఈ రవికుమార్‌ను కలిశారు. గత రెండేళ్ల క్రితం నిర్మించిన చాంబర్‌లకు మరమ్మతులు చేయించాలని కోరారు. 500ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందక గత రెండేళ్ల నుంచి పంటలు పండించుకోక నష్టపోతున్నారని తెలిపారు. దత్తాపూర్ ఎత్తిపోతల పథకం పరిధిలో నూతనంగా నిర్మించిన 20చాంబర్‌లకు పనులు పూర్తి చేయకపోవడంతో నీళ్లు అందడంలేదని తెలిపారు. సానుకూలంగా స్పందించిన డీఈ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారుడిని ఆదేశించారు. డీఈని కలిసిన వారిలో ఉమ్మడి లిఫ్ట్ మండలాల చైర్మన్ బోజారెడ్డి, దత్తాపూర్ లిఫ్ట్ చైర్మన్ రమణ, వైస్‌చైర్మన్ రవీందర్, మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ కిషన్, ఏఈ ప్రవీన్, తదితరులు ఉన్నారు.

వ్యాసరచన పోటీ విజేతలు జిల్లా స్థాయికి ఎంపిక

కమ్మర్‌పల్లి, నవంబరు 27: (ఆంధ్రజ్యోతి) మండలంలోని విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించిన విద్యార్థులకు పునరుత్పాదక శక్తి వనరులు(రినివబుల్ ఎనర్జి రిసోర్సెస్) అనే అంశంపై వ్యాచన పోటీల్లో విజేతకు బుధవారం మండల విద్యాధికారి ఎస్. ఆంధ్రయ్య బహుమతులు అందజేశారు. కాగా, విజేత పేర్లు జిల్లా విద్యాధికారి పంపిచడం జరిగిందన్నారు. మొదటి స్థానాల్లో నిలిచిన విజేతలను జిల్లాస్థాయి పోటీలకు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కోనాపూర్, కోనాసముందర్, హసాకొత్తూర్, హెచ్‌ఎంలు రాంప్రసాద్, మధుపాల్, కృష్ణకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏడాది జైలు, జరిమానా

బోధన్‌రూరల్, నవంబరు27(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి కారణమైన వ్యక్తికి సంవత్సరంన్నర జైలుశిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. రుద్రూరు మండలంలోని రాణంపల్లి గ్రామానికి చెందిన శంకర్ అనే వ్యక్తి తన హీరోహోండా గ్రామర్ బండిపైన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో రాణంపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద 19-07-2016న సులేమాన్ నగర్ గ్రామానికి చెందిన షేక్.లతీఫ్ టీవీఎస్ ఎక్సెల్ బండిపై అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ శంకర్‌కు టక్కర్ ఇవ్వగా కిందపడి మృతి చెందినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కేసులో అడిషనల్ జడ్జి సాయిశివ నిందితుడు షేక్.లతీఫ్‌కు సంవత్సరంన్నర జైలుశిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు కోర్టు అధికారులు తెలిపారు.

బాల్య వివాహాలు జరపడం చట్టరీత్యా నేరం

● ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత


మోకన్‌పల్లి కేజీబీవీలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత


బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

నవీపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత అన్నారు. బుధవారం మండలంలోని మోకన్‌పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు, మహిళలను వేధించిన వారికి చట్టంలో కఠిన శిక్షలు ఉన్నాయని అన్నారు. పిల్లలు ప్రతీ రోజు పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా ఆరోగ్యవంతులవుతారన్నారు. ఏదైనా ఆపద వచ్చినట్లయితే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధాలక్ష్మి, కేజీబీవీ ప్రత్యేక అధికారి కవిత, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్, ఈశ్వర్, ముజాహిద్ పాల్గొన్నారు.

కోటగిరి: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వాటి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని తహసీల్దార్ గంగాధర్ సూచించారు. కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గంగాధర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే వివాహలు జరగడం వల్ల ఆడపిల్లలు అనారోగ్యం పాలవుతారని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేస్తే జరిగే పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మణి, సుమలత తదితరులున్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ రాం మందిర్ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం బాల్యవివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఏసీడీపీవో జ్యోతి మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సామా జిక దురాచారమని, బాల్య వివాహాలు బాలల రక్షణ, ఆరోగ్యం, వారి కలల భవిష్యత్తుకు ఆటంకం కలుగుతుందని, బాల్య వివాహం చట్టరీత్య నేరమన్నారు. అనంతరం విద్యా ర్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నళిని, వెంకటరమణమ్మ, ఐసీపీఎస్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు గంగాధర్, అంగన్‌వాడీ టీచర్‌లు హేమలత, నర్మద, స్రవంతి, అనిత, శోభ పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బాల్యవివాహాల కార్య ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. బాలల హక్కులైన జీ వించే హక్కు, పాల్గొనే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కులతో పాటు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరించారు. బాలికల అక్రమ రవా ణా అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగం పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కల్పిస్తుంది

● బోధన్ అడిషనల్ జడ్జి సాయిశివ

బోధన్‌రూరల్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా వర్ని మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రజలకు కొత్త చట్టాలపై బోధన్ కోర్టు అడిషనల్ జడ్జి సాయిశివ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం కల్పించిన హక్కు పునాది అని భారత రాజ్యాంగం దేశంలో పౌరుల మధ్య వివక్షతకు తావు లేకుండా సమాన అవకాశాలు వస్తున్నాయంటే రాజ్యాంగం గొప్పతనమని పేర్కొన్నారు. రాజ్యాంగం పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కల్పించి ప్రజల మధ్య సోదర భావాన్ని ప్రోత్సహిస్తుందని, రాజ్యాంగం ఆవిర్భావం దాని అమలు గురించి ఉచిత న్యాయ సహయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రుద్రూరు సీఐ కృష్ణ, వర్ని ఎస్‌ఐ రమేష్, బోధన్ ఏపీసీ సమ్మయ్య, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జన్నేపల్లి విద్యార్థికి ద్వితీయ స్థానం

నవీపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన ఎల్.పూర్ణానంద శిరీష్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ద్వితీయ స్థానం పొందాడని ఎంఈవో అశోక్ తెలిపారు. ఈ నెల 23 నుంచి 25వరకు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 విభాగం పోటీలలో పాల్గొన్న పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎల్.పూర్ణానంద శిరీష్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొందడంతో పట్ల గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో క్రీడాల అభివృద్ధికి గ్రామ పెద్దలు తమవంతు విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంజీవ రావు, లక్ష్మణ్ రావు, గౌరు రాజు, పిట్టల భూమయ్య, వీరేందర్ రావు, చామంతి రాజు, నరేందర్ రావు, గరీబ్ తదితరులు పాల్గొన్నారు.

'కుటుంబ నియంత్రణపై భార్యాభర్త ఒక్క మాటపై ఉండాలి'

బోధన్‌రూరల్,నవంబరు27(ఆంధ్రజ్యోతి): కుటుంబ నియంత్రణపై భార్యభర్త మాట్లాడుకుని ఒక్కమాటపై ఉండాలని జిల్లా ఆరోగ్య విద్య బోధకులు జీ.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వెసెక్టమీ పక్షోత్సవాలలో భాగంగా డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం పెంచుటకై వెసెక్టమీ పక్షోత్సవాలను ఈ నెల 21నుండి డిసెంబర్ 4వ తేది వరకు నిర్వహిస్తున్నామన్నారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స అయిన వెసెక్టమి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆశాకార్యకర్తలు, ఏఎన్‌ఎంలు అర్హులైన దంపతుల జాబితాను తయారు చేసి వారికి సరిపోయే తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతిలో వెసెక్టమీ ఆపరేషన్ చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రాలలో అర్హులైన దంపతులకు అవగాహన కల్పించాలన్నారు. వెసెక్టమీ శిబిరాలను ఈ నెల 28న ఆర్మూర్, 30న డిచ్‌పల్లి, డిసెంబర్ 2న మోర్తాడ్, 4న బోధన్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవోలు జల్ల రవి, కరిపె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గణిత ప్రయోగశాలతో సులువుగా బోధన

● జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

ఎడపల్లి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): గణిత ప్రయోగశాలతో విద్యార్థులలో దాగి ఉన్న శృజనాత్మకతను వెలికితీసి, విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా బోధించవచ్చని జిల్లా విద్యాశాక అధికారి అశోక్ అన్నారు. బుధవారం ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం క్రితం గ్రామానికి చెందిన దాత కృష్ణారెడ్డి అందించిన సహకారంతో జిల్లాలోనే మొదటగా గణిత ప్రయోగ శాలను ఏర్పాటు చేయడం జరిగిందని, గణిత ప్రయోగ శాల ద్వారా విద్యార్థులకు గణితంపై మక్కువ పెరుగుతుందని, సులువుగా అర్థమయ్యేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సాయిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్


కోటగిరి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహారం కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. రుద్రూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్‌లలో నిల్వ చేసిన పదార్థాలను పరిశీలించారు. భోజనం తయారు కోసం నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని, కాలం చెల్లిన నాసిరకం పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని సూచించారు. వంట తయారు చేసే సమయంలో శుభ్రత పాటించాలన్నారు. భోజనం వండేందుకు వినియోగిస్తున్న ప్రతి ఆహార పదార్థాన్ని ప్రతి నిత్యం పరిశీలించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కస్తూర్బా పాఠశాల ఇన్‌చార్జి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.


రుద్రూరులో కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

జాతీయస్థాయి ఉషూ పోటీలకు

పచ్చలనడ్కుడ విద్యార్థినుల ఎంపిక

వేల్పూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ పాఠశాలకు చెందిన విద్యార్థినులు జాతీయస్థాయి ఉషూ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రమేష్, పీఈటీ గంగాధర్‌లు తెలిపారు. ఈ నెల 16, 17తేదీల్లో ముప్కాల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి ఉషూ టోర్నమెంట్‌లో తమ పాఠశాలకు చెందిన జి.వాగ్దేవి, కె.మధుశ్రీలు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను సాధించడంతో పాటు జాతీయస్థాయికి ఎంపికయ్యారు. డిసెంబర్ 1 నుంచి 6వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి ఉషూ టోర్నమెంట్‌లో వాగ్దేవి, మధుశ్రీ పాల్గొంటారన్నారు. ఈ విద్యార్థులు జాతీస్థాయికి ఎంపిక కావడంలో శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు గంగాధర్‌ను విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అభినందించారు.


ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


బీమాపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం

మహిళా సంఘాల సభ్యులకు
బీమా ధీమా

మద్నూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): స్వ యం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు ఆప న్నహస్తం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి ంది. సంఘం సభ్యురాలిగా ఉండి రుణం తీసుకున్న మహిళ ఏదైనా కారణంతో చనిపోతే ఆ రుణ ం మొత్తం మాఫీ అయ్యేలా వారిపేరిట బీమా చేయాలని నిర్ణయించి ంది. వారిపై భారం పడకుండా ప్రీమియం మొ త్తాన్ని ప్రభుత్వమే భరించేందుకు నిధులను మంజూరు చేసింది. ఈ బీమా ప్రయోజనాలను ఈ ఏడాది మార్చి 14 నుంచే వినియోగించుకుని వెసులుబాటు కల్పించింది. బ్యాంకు లింకేజీ రుణాలతో పాటు స్త్రీ నిధి రుణాలకు కూడా రుణ బీమా వర్తింసుంది. క్షేత్రస్థాయిలో బీమాక్లైమ్ చేసే విధాన ంపై ఇప్పటికే సెర్ప్, మెప్మా సిబ్బందికి మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఈ పథకం వచ్చే నెల నుంచి అమలు లోకి తీసుకొచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. బీమా పథకం గురించి మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పిం చేందుకు పెద్దఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహిస్తోంది. డీఆర్‌డీఏ ఏర్పాట్లు చేసింది. గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థికంగా చేయూత నిస్తూ వారిని అన్ని రంగాల్లో చైతన్యపరిచేందుకు గ్రా మీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భా గంగా వారిని మరింతగా ఆదుకునేందుకు తాజాగా సురక్ష బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. సభ్యురాలు ఎవరైనా మరణిస్తే వారు కట్టాల్సిన బకాయిలను బీమా సొమ్ము నుంచి మినహాయించుకొని మిగతా డబ్బు కుటుంబానికి చెల్లిస్తారు. ఈ ఏడాది మార్చి నుంచి ఈ పథకాన్ని వర్తింజేయనున్న దృష్ట్యా అప్పటి నుంచి జిల్లాలో ఎందరో స్వయం సహాయక సంఘ సభ్యులు మృతిచెందారు. వారి వివరాలు సేకరిస్తున్నారు.

● బీమా సొమ్ము కోసం..

సభ్యురాలు చనిపోతే ఆ సమాచారం గ్రామం, పట్టణా ల్లోని ఐకేపీ, మెప్మా సిబ్బందికి తెలియజేయాలి. సభ్యు రాలి వివరాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారు. ఆ వివరాలు స్త్రీ నిధి సహాయ మేనేజర్‌కు వెళ్తాయి. మరణ ధ్రువీకరణ పత్రం, సంఘం సభ్యురాలు వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో జీఎం పరిశీలించి బీమా సొమ్ము మం జూరు చేస్తారు. ఇప్పటికే ఐకేపీ సిబ్బందికి దీనిపై శిక్షణ ఇచ్చారు.

కామారెడ్డిలో 14 వేల సంఘాలు.. 1.75 లక్షల సభ్యులు

● డీఆర్‌డీవో పీడీ సురేందర్

జిల్లాలో 14వేల స్వయం సహాయక సంఘాలు ఉండ గా వీటిలో లక్షా 75వేల మందికిపైగా సభ్యులు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా 800 కోట్ల మేర రుణాలు ఇచ్చేలా లక్ష్యం పెట్టుకున్నాం. ఇప్పటివరకు 65శాతం రుణాలను అందజే శాం. స్వయం సహాయక సంఘంలో సభ్యురాలు ఎవరైనా ప్రమాదంలో మృతిచెందితే ఆమె కుటుంబానికి రూ.10 లక్షలు, సాధారణ మరణానికి అయితే రూ.2లక్షల బీమా వర్తిస్తుంది. మహిళాసంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగ టానికి బ్యాంకులింకేజీ ద్వారా రుణాలను అందజేస్తున్నాం.



ఓ వైపు పత్తి దిగుబడులు రాక ఆందోళన చెందుతున్న అన్నదాతలు మరోవైపు దళారుల మోసానికి తీవ్రంగా నష్టపోతు న్నారు. బహిరంగ మార్కెట్‌లో పత్తి రైతులను దళారులు దగా చేస్తున్నారు. ప్రైవేట్ వ్యాపారులు, దళారులు చెబుతున్న ధరను చూసి రైతులు నిరుత్సాహానికి గురవుతున్నారు. మార్కెట్‌కు తెచ్చిన పత్తిని తిరిగి ఇంటికి తీసు కెళ్లలేక వ్యాపారులు చెప్పిన ధరలకు విక్రయిం చాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.



దళారుల దోపిడీ!

- పత్తి ధరను తగ్గిస్తున్న ప్రైవేట్ వ్యాపారులు, దళారులు
- బహిరంగ మార్కెట్‌లో క్వింటా పత్తి రూ.6500 మాత్రమే
- మద్దతు ధర కంటే రూ.1000 తక్కువకు కొనుగోలుచేస్తున్న పరిస్థితి
- నాణ్యత లేదనే సాకుతో ధరలో దళారుల కోత
- ఈ సీజన్‌లో ఇప్పటివరకు దక్కని ధర
- సీసీఐ కేంద్రాలు ఉన్న నిబంధనలే ఎక్కువ
- ధర రాక ఆందోళనలో పత్తి రైతులు



కామారెడ్డి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మద్నూర్ మార్కెట్ యార్డుకు జిల్లాలోని నలుమూలల నుంచే కా కుండా పొరుగు జిల్లా అయిన సంగారెడ్డిలోని నారాయణ ఖేడ్, ఆందోల్ తదితర ప్రాంతాల నుంచి భారీగానే పత్తి తీసుకువస్తున్నారు. కానీ మార్కెట్‌లో వ్యాపారులు, దళా రులు సిండికేట్ అయి మద్దతు ధరకంటే చాలా తక్కువ గా కొనుగోలు చేస్తున్నారు. క్వింటాల్ పత్తికి రూ.1000 తగ్గించి కొనుగోలు చేస్తున్నారని తాము తీవ్రంగా నష్టపో తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభు త్వపరంగా సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఉన్నా అందులో సవాలక్ష నిబంధనలు పత్తి రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతోంది. ఫలితంగా పత్తి దళారుల పాలవుతోంది.

ఆశించిన ధరలేక నిరాశ

పత్తి రైతుకు ఆశించిన ధరలేక తెల్లబోతున్నారు. ఈ ఏడాది సీసీఐ మద్దతు ధర రూ.7521 ఉండగా ప్రైవేట్‌లో మాత్రం రూ. 6500లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నా రు. దీంతో రైతులు ధర చాలా తగ్గుతుందని దిగాలు చెం దుతున్నారు. రైతులకు డబ్బు అత్యవసరమై సీసీఐ కేంద్రా లతో వెళ్లలేక ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కాటన్ ధర లు, పత్తిగింజల ధరలు, పత్తినూనె ధరలపైనే పత్తి రేటు ఆధారపడి ఉంటుందని ప్రస్తుతం వాటి ధరలు తగ్గాయని పత్తి క్వింటా ధర కూడా తగ్గుతుందని వ్యాపారులు చెబు తున్నారు. దీనికి తోడు నాణ్యత లేదనే కారణంతో పత్తిధ రను వ్యాపారులు అమాంతంగా తగ్గించేస్తున్నారు. దీంతో క్వింటాకు రూ.800 నుంచి రూ.1000 వరకు రైతులు తక్కువగా విక్రయిస్తు నష్టపోతున్నారు.

సీసీఐలో కొనుగోళ్లు అంతంతే..

జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం మద్నూర్ మార్కెట్ యార్డులో ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేశారు. 8 సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటివరకు 4 సీసీఐ కేంద్రా లలో మాత్రమే కొనుగోలుచేపట్టారు. ఈ కేంద్రాలలో 3100 క్వింటాళ్లలో మా త్రమే పత్తి కొనుగోళ్లు జరిగాయి. కానీ ప్రైవేట్ వ్యాపారులు మాత్రం 50,680 క్వింటాళ్లలో కొనుగోలు చేశారంటే పరి స్థితి అర్థమవుతోంది. కొనుగోలు కేంద్రా లలో సవాలక్ష ని బంధనలు ఉండడం తోనే రైతులు సీసీఐలో విక్రయించడం లేదు. ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయి స్తున్నట్లు తెలు స్తోంది. ప్రధానంగా తేమ శాతమే రైతులకు పత్తిధరలో నష్టాన్ని కలిగిస్తుందని రైతులు చెబు తున్నారు. సీసీఐ కేంద్రాలలో నిబంధ నలను సడలించి కొనుగోలు చేస్తే తమకు మద్దతు గిట్టుబాటు కలుగుతుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు..

● దౌలయ్య, పత్తి రైతు, బంగారుపల్లి, జుక్కల్



మద్నూర్‌లోని సీసీఐ కొనుగోలు కేంద్రానికి 20 క్వింటాళ్ల పత్తిని తీసుకు వచ్చాను. పత్తి తేమ శాతం ఎక్కువ రా వడంతో సీసీఐ నిర్వాహకులు తిరస్కరించారు. దీంతో మార్కెట్‌ కు తీసుకువచ్చిన పత్తిని తిరిగి తీసుకెళ్లలేక ప్రైవేట్‌లో విక్రయిం చాను. ప్రైవేట్ వ్యక్తులు క్వింటాకు రూ.800 ధర తగ్గించి కొనుగో లు చేశారు. డబ్బులు అవసరం ఉండడంతో ప్రైవేట్‌కు విక్రయిం చాల్సిన పరిస్థితి వచ్చింది.

సీసీఐ పత్తిని కొనుగోలు చేయడం లేదు..

● బాలాజీ, పత్తి రైతు, హవాల్‌గావ్,మద్నూర్



పత్తి పంట సాగు సమయంలో వ్యవసాయ శాఖ అధికారులకు పంట సాగు వివరాలను నమోదుచేయలేదు. దీంతో సీసీఐ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వానికి పత్తి ఉన్నట్లు రాసి ఇవ్వకపోవడంతో తీసుకోవడం లేదు. రెండెకరాలలో పత్తి సాగుచేశాను. 15 క్వింటాల దిగుబడి వచ్చింది. సీసీఐ నిర్వాహ కులు తీసుకోకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించాను. వారు క్వింటాకు రూ.1000 తగ్గించి కొనుగోలు చేశారు.


ఎడపల్లిలో కబ్జాకు గురవుతున్న పార్క్‌స్థలం

- ఫిర్యాదులకు చేయడానికి ముందుకు రాని రెవెన్యూ అధికారులు
- బుట్టదాఖలవుతున్న కేసులు
- కఠిన చర్యలకు దూరంగా పోలీసు యంత్రాంగం
- న్యాయం కోసం వెంపర్లాడుతున్న లబ్ధిదారులు

దాడులకు తెగబడుతున్న
భూ బకాసురులు!


కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు

ఆంధ్రజ్యోతి పరిశీలన

ఖిల్లా, నవంబరు27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూ బకాసురులు ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జాలకు పాల్పడుతూ లబ్ధిదారులపై దాడులకు దిగు తున్న ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ శాఖాధికారులు పట్టించుకోకోవడంతో కబ్జాలు చేసే వారికి అడ్డూ అదుపు లేకుండాపోతోంది. జిల్లాలో ప్రభుత్వ భూములపై కన్నే సిన కొందరు కబ్జాలకు పాల్పడుతూ వాటిని ప్లాట్లుగా మార్చుకుంటున్నారు. ప్లాట్లుగా చేసిన వాటిని లక్షల రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటు న్నారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్లాట్లను సైతం అక్రమార్కులు విడిచిపె ట్టడం లేదు. ప్రభుత్వ ప్రైవేటు భూములను కబ్జాలకు పాల్పడుతున్న విష యాన్ని సంబంధిత రెవెన్యూ శాఖాధికారులకు, పోలీసులకు ఫిర్యాదులు చేసి నా ఫలితాలు లభించక న్యాయం కోసం లబ్ధిదారులు వెంపర్లాడుతున్నారు. జిల్లా కేంద్రంలో పలుచోట్ల ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జాచేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టినప్పటికీ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోకపోవ డంతో లబ్ధిదారులకు న్యాయం అందని ద్రాక్షలా మారింది. జిల్లా కేంద్రంలోని నాగారం ప్రాంతంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములను కొందరు అక్ర మార్కులు కబ్జాలకు పాల్పడుతున్నారు. ఇటీవల నాగారంలో తన ప్లాట్ కబ్జా చేశారని లబ్ధిదారుడు మేయర్ భర్తపై దాడి చేసిన ఘటన జిల్లాలో కలకలం రేపింది. అదే విధంగా నగరంలోని భారతీరాణి కాలనీలో గల బొందెం చెరువు శిఖం భూమిని కొందరు కబ్జాచేసి ప్లాట్లుగా చేసి అమ్మిన ఘటన జరిగింది. ఈ స్థలంపై ఫిర్యాదులు రావడంతో 11మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. గత నాలుగు రోజుల క్రితం జిల్లా కేంద్రానికి చెందిన ఒక న్యాయవా దికి చెందిన ఆస్తి విషయంలో కబ్జాదారులకు లబ్ధిదారులకు మధ్య ఘర్షణ జరుగగా న్యాయవాదిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన జరిగింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు. కాని వారిని ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడంతో న్యాయవాదులు ఆందోళనకు దిగారు. దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లా కేంద్రంలోని నిజాంకాలనీలో కొందరు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా వేసి విక్రయించారు. పోలీసులకు సమాచారం రావడంతో 9మందిపై కేసులు పెట్టారు.

బుట్టదాఖలవుతున్న పోలీసు కేసులు

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ శాఖా ధికారులు పట్టించుకోక పోవడంతో కొందరు భూములు కబ్జా చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండాపోతోంది. లబ్ధిదారులు, స్థానికులు చేసిన ఫిర్యాదులను పోలీసులు బుట్టదాఖలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎడపల్లిలో గ్రామ పంచాయతీ పార్క్ స్థలం కబ్జా

భూ కబ్జాదారులు జిల్లాకేంద్రంలోని విలువైన ప్రభుత్వ భూములతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో సైతం ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అందులో భాగంగానే ఎడపల్లి మండల కేంద్రంలోని ఉమర్ ఫంక్షన్ హాల్ రోడ్డులో గల వ్యవసాయ భూమి సర్వేనంబరు.449/2/1, 449/2/2ల్లో కొందరు లేఔట్ ప్లాట్లు చేశారు. వాటిని అమ్మడానికి అనుమ తుల ప్రకారం వెంచరు దారులు వెంచర్ పక్కన స్థలాన్ని పార్క్ కోసం కేటా యించారు. ఆ స్థలాన్ని గ్రామపంచాయతీ అధికారులకు అప్పగించారు. అయితే గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడంతో ఆస్థలాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేసి అందులో నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయం వెంచర్ వేసిన సదరు వ్యక్తులు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఆ దిశగా దృష్టి పెట్టడడం లేదని వారు వాపోతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో
లంచావతారులు!

జర దేఖో!!

- చేయి తడిపితేనే పనులు
- మధ్య దళారులతో బేరసారాలు
- జలగల్లా ప్రజలను పీడిస్తున్న కొందరు ప్రభుత్వ అధికారులు
- అవినీతికి పాల్పడిన నాగిరెడ్డిపేట తహసీల్దార్‌పై సస్పెన్షన్ వేటు
- అవినీతి అధికారులపై ఏసీబీ దాడులు
- ఇటీవలే ఏసీబీకి చిక్కిన వర్ని, లింగంపేట ఎస్సైలు

నాగిరెడ్డిపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు అధికారులు లంచావతార మెత్తి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతుందనడానికి ఇటీవల వెలుగులోకి వచ్చిన ఘటనలే వీటికి నిదర్శనం. అవినీతి అధికా రులు ఏసీబీ అధికారులకు చిక్కి సస్పెన్షన్‌కు గురవుతున్నా వారిలో ఎలాంటి మార్పు రావడం లేదు. అవినీతి అధికారులతో పలు ప్రభుత్వశాఖల పరువు మంటగలుస్తోంది. ఎవరైనా తప్పు లు చేస్తే వారిపైన కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపించే పోలీసు అధికారులే లంచాలకు మరిగి ఏసీబీ వలలో చిక్కి జైలు పాలవుతున్న ఘటనలు ఉమ్మడి జిల్లాలో చోటు చేసుకుంటున్నాయి.

వారం రోజుల్లోనే ఏసీబీ వలలో ఇద్దరు ఎస్సైలు

వారం రోజుల వ్యవధిలోనే ఉమ్మడి జిల్లాలోని వర్ని ఎస్సై కృష్ణకుమార్, లింగంపేట ఎస్సై అరుణ్, రైటర్ రామస్వా మిలు ఏసీబీ వలకు చిక్కారు. ఈ సంఘటనలతో ఉమ్మడి నిజామా బాద్, కామారెడ్డి జిల్లా పోలీసు శాఖలో కలకలం రేపింది. స్టేష న్ బెయిల్ ఇచ్చేందుకు డబ్బులు తీసుకుంటూ వర్ని ఎస్సై కృష్ణకుమార్ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ సంఘ టన మరువక ముందే తాజాగా అదే తరహాలో స్టేషన్ బెయిల్ ఇవ్వటానికి డబ్బులు డిమాండ్ చేసిన లింగంపేట ఎస్సై అరు ణ్, ఏసీబీ పన్నిన వలలో చిక్కారు. స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి ఎస్సై డబ్బులు డిమాండ్ చేయగా నిందితుడు ఏసీబీ అధికారు లకు ఆశ్రయించాడు. దీంతో నిందితుడు స్టేషన్ రైటర్ రామస్వా మికి 10వేల రూపాయలు ఇస్తున్న సమయంలో అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. ఎస్సై అరుణ్ ఆదేశాల మేరకే రైటర్ డబ్బులు తీసుకున్నట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు ఎస్సై, రైటర్‌పైన కేసు నమోదు చేశారు. ఇలా కొందరు పోలీసు అధికారులు లంచాలకు అలవాటు పడి ఏసీబీ కి చిక్కుతూ పోలీసు శాఖపై మచ్చ తెస్తున్నార ని పలువురు అభిప్రాయ పడుతున్నారు.


నాగిరెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో బాధిత రైతును విచారిస్తున్న ఆర్డీవో


సస్పెన్షన్‌కు గురైన తహసీల్దార్ లక్ష్మణ్ (ఫైల్‌ఫొటో)


ఏసీబీకి చిక్కిన లింగంపేట ఎస్సై, రైటర్ (ఫైల్‌ఫొటో)

● అవినీతి తహసీల్దార్ సస్పెన్షన్!

నాగిరెడ్డిపేట తహసీల్దార్‌గా పనిచేసిన లక్ష్మణ్ అవినీతి అక్రమాలకు పాల్పడటంతో అతన్ని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సస్పెన్షన్ చేశా రు. మీ సేవా నిర్వాహకులను కొందరు ప్రజాప్ర తినిధులుగా మధ్య వర్తులుగా పెట్టుకొని వారి ద్వారా డబ్బులు అందాకే తహసీల్దార్ పనులు చేసే వారని ఆయనపై ఆరోపణలొచ్చాయి. తహసీల్దార్ లక్ష్మణ్ ఏ పని చే యాలన్నా మధ్యదళారుల ద్వారా డబ్బులిస్తేనే పని చేసే వార ని, డబ్బులివ్వని వారు పనులు చేసేవారు కాదని పలువురు రైతులు ఆరోపిస్తూ ఆగస్టు 23న తహసీల్దార్ కార్యాలయం ఎదు ట రైతులు ఆందోళన చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ బాధిత రైతులతో విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. దీంతో తహసీల్దార్ లక్ష్మణ్‌ను సస్పెన్షన్ చేస్తూకలెక్టర్ ఆగస్టు 29నర ఉత్తర్వులు జారీ చేశారు. ఇలా అవినీతి అధికారులపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేస్తున్నా లంచాలకు అలవాటు పడిన కొందరు ప్రభుత్వ అధికారుల్లో మార్పు రావడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కాలుష్యపు కోరల్లో ఎల్లారెడ్డి

- పట్టణ నడిబొడ్డున ఉన్న రైస్‌మిల్లులతో తంటాలు
- వడ్ల పొల్లు, కాలుష్యంతో శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు


● రోడ్డు పక్కనే రైస్‌మిల్

ఎల్లారెడ్డి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఓ వైపు వడ్ల పొల్లు, మరోవైపు మిల్లుతో వచ్చే కాలుష్యంతో ఎల్లారెడ్డి పట్టణ ప్రజలు సతమత మవుతున్నారు. ప్రధాన రహదారి వెంట రైస్ మిల్లులు ఉండటంతో ప్రజలు అటువైపు నుం చి ప్రయాణించాలంటేనే జంకే పరిస్థితులు ఏ ర్పడుతున్నాయి. వడ్లు పట్టిన తర్వాత మిగిలిన పొల్లుతో కళ్లు, కాలుష్యంతో శ్వాస కోశ ఇబ్బం దులు పడుతున్నారు. రైస్‌మిల్లుల నుంచి వెలు వడుతున్న దుమ్ము, ధూళితో చర్మ వ్యాధులు రావడంతో ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వ స్తుందని వాపోతున్నారు. రైస్‌మిల్లులను పట్టణ నడిబొడ్డు నుంచి తరలించి శివారు ప్రాంతాల్లో ఏర్పాటుచేస్తే తమ ఇబ్బందులు తొలగిపోతాని పేర్కొంటున్నారు.

పట్టణమంతా దుమ్ము, బూడిద

ఎల్లారెడ్డి మండలంలో దాదాపు 14 రైస్ మిల్లులు ఉండగా అందులో 12 పట్టణ కేంద్రా ల్లోనే ఉన్నాయి. ఎల్లారెడ్డి నుంచి మెదక్ వెళ్లే రోడ్డు అనుకుని, ఎల్లారెడ్డి నుంచి కామారెడ్డి వెళ్లే దారిలో ప్రధాన రహదారులపై ఈ రైస్‌మి ల్లులు ఉండటంతో నిత్యం ఈ రోడ్ల గుండా ప్ర యాణించే వారికి రైస్‌మిల్లులు నుంచి వెలు వడే దుమ్ము, కాలుష్యంతో నానా తంటాలు ప డాల్సి వస్తోంది. వడ్ల పొల్లుతో కళ్ల మంటతో పాటు ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటు న్నాయి. రైస్‌మిల్లుల నుంచి వెలువడే బూడిద అంతా పట్టణ కేంద్రంలో పేరుకుపోవడంతో పట్ట ణ మంతా బూడిదమయంగా మారుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.

పట్టణ శివారుకు తరలించాలి

పట్టణ కేంద్రంలోని కొన్ని రైస్‌మిల్లులు వాటి సామర్థ్యాన్ని పెంచాయి. అయితే పెంపునకు అనుగుణంగా తగు జాగ్రత్తలు పాటించాల్సిన యజమానులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహ రిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వ రకు రైస్‌మిల్లులు నడిపితే విపరీతమైన దు మ్ము,ధూళి రోడ్లపైకి వస్తోంది. పట్టణ కేంద్రం లోనే పదులసంఖ్యలో రైస్‌మిల్లులు ఉండటంతో ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారని పట్టణ కేంద్రం నుంచి శివారు ప్రాంతా ల్లోకి రైస్‌మిల్లు లను తరలించేలా ప్రజాప్రతి నిధులు, అధికా రులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం


108లో ప్రసవం చేసిన సిబ్బంది

తాడ్వాయి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన సావిత్రి పురిటి నొప్పులు రావడంతో మంగళవారం అర్ధరాత్రి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకోగా ఆమెకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో దేవాయిపల్లి గ్రామ సమీపంలో అంబులెన్స్‌లో ప్రసవం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అంబులెన్స్‌లోనే సిబ్బంది సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డలను కాపాడారు. రెండవ కాన్పు కావడంతో పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నారని, తదుపరి వైద్యసేవల నిమిత్తం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ అల్లె సురేష్, పైలట్ బుక్య కార్తీక్‌లకు ఆమె భర్త సాయిలు కృతజ్ఞతలు తెలిపారు.

'దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి'

నిజాంసాగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ఈనెల 29వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ తెలిపారు. బుధవారం మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మండలాల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి దీక్షా దివస్ కార్యక్రమానికి వెళ్లాలని రెండు మండలాల నుంచి 500 కార్యకర్తలు తరలివెళ్లి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో విండో అధ్యక్షుడు వాజీద్‌అలీ, మాజీ సీడీసీ చైర్మన్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వే డాటా ఎంట్రీ ప్రక్రియ పరిశీలన

దోమకొండ, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): బిక్కనూర్ మండలంలోని సౌత్ క్యాంపస్‌లో దోమకొండకు సంబంధించిన సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీని బుధవారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని ఆపరేటర్లకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి యాదగిరి ఉన్నారు.

విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవు

• డీడబ్ల్యూవో ఇన్‌చార్జి పీడీ చందర్ నాయక్

నసురుల్లాబాద్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ సెంటర్‌లోని టీచర్లు విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీడబ్ల్యూవో ఇన్‌చార్జి పీడీ చందర్ నాయక్ అన్నారు. బుధవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని మూడు అంగన్‌వాడీ సెంటర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌లోని రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సెంటర్‌కు తప్పకుండా వచ్చేలా చూడాలని అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. ఆన్‌లైన్ ప్రకారం అంగన్‌వాడీకి పిల్లలు హాజరయ్యారా లేదా అని తెలుసుకున్నారు. అదే విధంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. అంగన్‌వాడీల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఇన్‌చార్జి సీడీపీవో సౌభాగ్య, సెక్టార్ సూపర్ వైజర్ వాణి, అంగన్‌వాడీ టీచర్లు గౌరి తదితరులు ఉన్నారు.

పరిశ్రమల నిర్వహణపై

విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరం


నిజామాబాద్‌లో పైపుల తయారీని పరిశీలిస్తున్న విద్యార్థులు

సదాశివనగర్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు పరిశ్రమల నిర్వహణపై అవగాహన ఎంతో అవసరమని ఉపాధ్యాయుడు కృష్ణారావు అన్నారు. బుధవారం ధర్మారావుపేట్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని ఆనంద్ పాలిమర్స్ అనే కంపెనీని సందర్శించారు. ఈ సందర్భంగా పైపలు ఏ విధంగా తయారవుతాయి వాటి నాణ్యతను నేరుగా చూసి తెలుసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయానంద్, జైపాల్‌రెడ్డి, విజయశ్రీ, అన్వర్ పాల్గొన్నారు.

'నిర్మల్ ఆర్డీవోపై దాడిని ఖండిస్తున్నాం'

కామారెడ్డి టౌన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి పట్ల ఆందోళనకారులు వ్యవహరించిన తీరు, కారుపై దాడిని ఖండిస్తున్నామని పూర్వ వీఆర్‌వోల సంఘం రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు సతీష్, సెక్రెటరీ సుధాకర్‌రావు పాటిల్ అన్నారు. నిన్నలగచర్ల, నేడు దిలావార్‌పూర్‌లో రెవెన్యూ అధికారుల పట్ల ఆందోళనకారులు వ్యవహరించే తీరు సరైంది కాదని ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగస్తుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే మాదిరిగా వ్యవహరిస్తున్న తీరును చూస్తే మిగిలిన ఉద్యోగుల్లో భయం నెలకొంటుందన్నారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 1వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహ గర్జనను విజయ వంతం చేయాలని బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల సింహగర్జన కరపత్రాలను మాల సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ మాల సంఘం అధ్యక్షులు గుర్రం మోహన్, కామారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు జువ్వాడి వినయ్, ఎడ్ల కిషన్, చర్ల సాయిలు, సంజీవులు, చర్ల సుదర్శన్, దత్తు, గంగాధర్, కోరన్‌పల్లి శ్రీనివాస్, తుమ్మల సంతోష్‌లు పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రతపై విద్యార్థుల ర్యాలీ

నాగిరెడ్డిపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివాల్యూయేషన్ వారోత్సవాల్లో భాగంగా పచ్చదనం పరిశుభ్రతపై మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు బుధవారం మండల కేంద్రలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత, చెట్ల పెంపకం అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ, రాము, అరవింద్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

మద్నూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారి రాజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనగ పంటలను పరిశీలించి రైతులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు. శనగ పంటలో ముఖ్యంగా ఎండు తెగులు, పచ్చ పురుగును గమనించామన్నారు. శనగ పచ్చ పురుగు నివారణకు ఏమెక్టిన్, బెంజోట్ అనే మందును ఎకరాకు వంద గ్రాములు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి వ్యవసాయ అధికారి శివకుమార్, మద్నూర్ ఏఈవో సౌమ్య, రైతులు నాందేవ్, విఠల్, దత్తు పాల్గొన్నారు.

కామారెడ్డిని ఎడ్యూకేషన్ హబ్‌గా మార్చాలి

• రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు


కామారెడ్డిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కామారెడ్డిటౌన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని ఎడ్యూకేషన్ హబ్‌గా మార్చాలని వక్తలు కోరారు. బుధవారం కామారెడ్డి జిల్లాకేంద్రంలోని ఆర్‌ఎండ్‌బీ గెస్ట్ హౌస్‌లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా మేధావులు, ఉద్యోగులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా విద్యారంగాన్ని మరింత పటిష్ఠం చేయాలని, భిక్కనూరు మండలంలో ఉన్న తెయూ సౌత్ క్యాంపస్‌ను ప్రత్యేక యూనివర్సిటీగా ఏర్పాటు చేయాలని, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, మెడికల్, నర్సింగ్, లా కళాశాల ఎంఈడీ కళాశాలను, దోమకొండలో డిగ్రీ కళాశాలను, కామారెడ్డి జిల్లాకేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు విద్యా అభివృద్ధికి కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ జగన్నాథం, బహుజన ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ధిరాములు, ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు వేణుగోపాల్, సీపీఐ రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసీ కొత్తపల్లి మల్లన్న, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాం, బీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆజాద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గంగారాం, ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు సందీప్, బీపీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు అరుణ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సతీష్, జీవీఎస్ అధ్యక్షుడు వినోద్, తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరిట అవకతవకలు పాల్పడొద్దు

• కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో


తిమ్మారెడ్డిలో కొనుగోలు కేంద్రంలో తూకాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

ఎల్లారెడ్డి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల వద్ద తరుగు పేరుతో ఎలాంటి అవకతవకలు అస్కారం ఉండవద్దని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని దళారులకు నమ్మి మోసపోవద్దని అదే విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజితా వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్ కుడుముల సత్యనారాయణ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సామెల్, శివ, గఫార్, షేకావత్ అలీ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో చలి పంజా

• డోంగ్లిలో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

కామారెడ్డిటౌన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో చలి పంజా విసురుతుంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. జిల్లాలోని డొంగ్లి మండల కేంద్రంలో రికార్డుస్థాయిలో 9.5 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఆరెంజ్‌జోన్‌లోకి వెళ్లింది. జిల్లా వ్యాప్తంగా బుధవారం మద్నూర్‌లోని మేనురులో 10.3, జుక్కల్, నసురుల్లాబాద్‌లో 10.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇక మాచారెడ్డి మండలం లచ్చపేట, బీర్కూర్, బిచ్కుంద, గాంధారి మండల సర్వాపూర్, పాల్వంచ మండలం ఎల్పుగొండలో 11 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. చలికి తోడు చల్లటి ఈదురుగాలులు వీస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైరల్ ఫీవర్ బారిన పడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఇక సాయంత్రం 6 గంటలు దాటిదంటే చలి గజ గజ వణికిస్తుంది. చలి బారి నుంచి రక్షించుకునేందుకు స్వెటర్లు, మంకీ క్యాప్‌లు ధరించి బయటకు వస్తున్నారు.

నిజాంసాగర్ ఎస్సైగా శివకుమార్

నిజాంసాగర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ఎస్సైగా శివ కుమార్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. నిజాంసాగర్‌లో పని చేసిన సుధాకర్‌ను లింగంపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన శివ కుమార్ నిజాంసాగర్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.

లింగంపేట ఎస్సైగా సుధాకర్

లింగంపేట, నవంబర్ 27 (ఆంధ్రజ్యోతి): లింగంపేట ఎస్సైగా సుధాకర్ నియమితులైనట్లు సమాచారం. లింగంపేటలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన అరుణ్‌కుమార్ ఇటీవల ఏసీబీకి చిక్కడంతో అతని స్థానంలో సుధాకర్‌ను నియమించినట్లు తెలిసింది. సుధాకర్ నిజాంసాగర్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడని అతనిని లింగంపేటకు బదిలీ చేసినట్లు తెలిసింది.

పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

దోమకొండ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వంట గది, పరిసరాలు, నీటి సౌకర్యాలను ఆమె పరిశీలించారు. ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్ మంగమ్మను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈవో విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మోటాట్‌పల్లిలో పశు వైద్య శిబిరం

భిక్కనూరు, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని మోటాట్‌పల్లి గ్రామంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి అనీల్‌రెడ్డి పశువులకు గర్భకోశ వ్యాధులతో పాటుగా పలు రకాల చికిత్సలు నిర్వహించారు. ఈ మేరకు వైద్యుడు మాట్లాడుతూ ఆవులు, గేదెలు ఏవైనా కట్టనవి ఉంటే ఈ పశువైద్య శిబిరంలో వాటికి పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఈవో అబ్దుల్, తాడ్వాయి పశు వైద్యాధికారి రమేష్, సూపర్‌వైజర్ కృష్ణ, సిబ్బంది సురేష్, భరత్, సందీప్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

రాజంపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని పొందుర్తి గ్రామంలో బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు రవీందర్‌పటేల్ తెలిపారు.

చిలర్గిలో స్థలం పరిశీలించిన సబ్ కలెక్టర్

పిట్లం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): చిల్లర్గి గ్రామ శివారులో గల 267 సర్వే నంబర్ స్థలాన్ని బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 267 సర్వే నంబర్‌పై గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ 267 సర్వే నంబర్‌లో గ్రామస్థుల సమక్షంలో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థలం పూర్తి వివరాలు సేకరించి జిల్లా అధికారులకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ వేణుగోపాల్, చిల్లర్గి గ్రామ పెద్దలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

తాడ్వాయి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిట్యాల గ్రామానికి చెందిన గైని కంసవ్వ (52) ప్రమాదవశాత్తు బస్సు వెనుక చక్రాల కింద పడి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. 108 అంబులెన్స్‌లో మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో రెండు ఇళ్లు దగ్ధం

లింగంపేట, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాలికల పాఠశాల సమీపంలో గుండ బాలకిషన్, గుండ స్వామికి చెందిన నివాసపు గృహాలు మంగళవారం అర్ధరాత్రి విద్యుదాఘాతంతో కాలిపోయినట్లు తహసీల్దార్ నరేందర్ తెలిపారు. ఆయన బుధవారం ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకుని ఇంటిని, వస్తువులను ఆయన పరిశీలించారు. ప్రమాదంలో మొత్తం రూ. 4లక్షల ఆస్తి నష్టం సంభవించిందని ఆయన తెలియజేశారు. బట్టలు, వంట సామాగ్రి, కూలర్, ఫ్రిడ్జ్, సెల్ ఫోన్‌తో పాటు ఇతర వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయని మొత్తం రూ.4లక్షల ఆస్తి నష్టం సంభవించిందని ఆయన తెలియజేశారు.

పిట్లం బస్టాండ్‌ను పరిశీలించిన డీఎం

పిట్లం, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక బస్టాండ్ ప్రయాణ ప్రాంగణాన్ని బాన్సువాడ డియం సరితాదేవి బుధవారం పరిశీలించారు. ప్రాంగణంలో సదుపాయాల పట్ల ఆర్టీసి సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాంగనంలో ప్రవేటు వాహనాలు నిలపకుండ చర్యలు తీసుకొవాలని సిబ్బందికి అదేశించారు.ఎవరైన ప్రవెటు వాహనాలు బస్టాండ్ లోపలికి వస్తె వారిపై చర్యలు తప్పవని తెలిపారు.ఆమె వెంట గ్రామపంచాయితీ కార్యదర్శి బలరాం ఉన్నారు.

రైతులకు సేవ చేయడంలో

వ్యవసాయశాఖ ముందుంటుంది

• జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్

కామారెడ్డిటౌన్, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): రైతులకు సేవ చేయడంలో వ్యవసాయశాఖ ఎల్లప్పుడు ముందుంటుందని జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. బుధవారం వ్యవసాయశాఖ విజయగాథలు వివరిస్తూ ఓ ప్రకటనను విడుదల చేశారు. 2018లో ఆ తర్వాత మంజూరైన లేదా రెన్యూవల్ చేసుకున్న పంట రుణాలు, 9 డిసెంబరు 2023 నాటికి రూ.2లక్షల వరకు బకాయి ఉన్న పంటరుణాలన్ని మాఫీకిఅర్హులు. కాగా జిల్లాలో 91256 పంట రుణాలు ఖాతాల్లో 646.47 కోట్లు రుణం మాఫీ అయిందని తెలిపారు. రైతునేస్తం ద్వారా మొత్తం 25 మండలాల్లోని 25 రైతు వేదికల్లో రూ.93.75లక్షల వ్యయంతో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని ప్రారంభించామని ఈ సదుపాయాన్ని 2024 మార్చ్ 6 న ప్రారంభించారని ఇప్పటివరకు 34 సెషన్లలో సలహాలు ఇచ్చారని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన వర్తమాన సమస్యలపై శాఖ అధికారులు, యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో పాటు రైతులతో ముఖాముఖి నిర్వహించే కార్యక్రమం ఈ డిజిటల్ ప్లాట్ఫామని ప్రతీ మంగళవారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ చైర్మన్‌ను కలిసిన జడ్పీ వైస్ చైర్మన్

దోమకొండ(బీబీపేట), నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసాంలో కామారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేం కుమార్ మర్యాద పూర్వకంగా కలిసారు. వివిధ విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వైస్ చైర్మన్ తెలిపారు.

బడా బాబుల గుప్పిట్లో ..

(5వ పేజీ తరువాయి..)

నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి అసలు డాక్యుమెంట్‌లకు తీసిపోకుండా తాతల కాలం నాటి డాక్యుమెంట్‌లను సృష్టిస్తున్నారు. ఆ డాక్యుమెంట్‌లు చేతులో పెట్టుకుని కబ్జాలు పెట్టి అసైన్డ్‌మెంట్ భూముల్లో ఎళ్ల నుంచి పంట సాగు చేసుకుంటున్న వారితోనే తిరిగి సెటిల్‌మెంట్‌లు చేస్తు అయితే డబ్బులు లేదంటే జాగాను కొట్టేస్తున్నారు. ఇందుకు పలువురు డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏదో ఒక రకంగా మాయ చేసి రిజిస్ట్రేషన్‌లు జరిగే విధంగా చూస్తున్నారనే వాదనలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.

బాధితున్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

రామారెడ్డి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామ పంచాయితీ కార్మికుడు అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ప్రకాష్‌నగర్ ఏరియాలోని సన్ షైన్ స్కీమ్ హాస్పిటల్‌లో చికిత్స పొందడంతో బుధవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు సామాల శీలా సాగర్ పరామర్శించారు. గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ వాటర్ మెన్ సుద్దాల బాల్‌నర్సు, డ్యూటీపై ఉండగా అకస్మాత్తుగా కింద పడిపోవడం జరిగింది. చికిత్స నిమిత్తం కామారెడ్డి పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ నేతలు సహాయం చేశారు. వైద్యుడితో మాట్లాడి బాధితుడికి మెరుగైన చికిత్సలు నిర్వహించాలని కోరారు.

భిక్కనూరులో కంటి వైద్య శిబిరం

భిక్కనూరు, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యుడు రవీందర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 43మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ బుధవారం నిర్వహించే ఈ కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

• బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి

బాన్సువాడ టౌన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ న్యాయవాది ఖాసింపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బాన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.లక్ష్మీనారాయణ మూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో కలిసి ఆయన విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు చేసిన వారిపై కఠిన చట్టాలు తీసుకరావచ్చి, న్యాయవాదులను రక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రమాకాంత్‌రావు , లక్ష్మారెడ్డి, మోహన్‌రెడ్డి, రాంరెడ్డి , ఖలీల్ , హైమద్ , మొగులయ్య, అనంద్ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

ఎల్లారెడ్డి, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కటికల నరసింహులు రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ


బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మాజీ ఎమ్మెల్యే

దోమకొండ, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): బాధిత కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. దోమకొండ మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ తల్లి ఇటీవలే మృతి చెందింది. బీఆర్ఎస్ నాయకులు, మీ సేవ నిర్వహకుడు బీసు రవీందర్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇరువురి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట గంగ్ర మధుసుదన్‌రావు, కుంచాల శేఖర్, గజవాడ శ్రీకాంత్, బోరెడ్డి కిషన్‌రెడ్డి, పాలకుర్తి శేఖర్, బొమ్మెర శ్రీనివాస్, బుర్రి రవి, నాగరాజు, రాములు, రాజాగౌడ్, నర్సింలు, శంకర్ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

లింగంపేట, నవంబర్ 27 (ఆంధ్రజ్యోతి): మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మధ్యాహ్నం భోజన విరామం సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తమను రెగ్యులర్ చేస్తామని, తమ సమస్యలు పరిష్కరిస్తామని స్వయంగా ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హనుమకొండ సభలో మాట ఇచ్చారని మాట ఇచ్చి సంవత్సరం గడిచినా ఇంతవరకు తమకు న్యాయం చేయలేదని తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ఉద్యోగులు ఉన్నారు.

ధైర్యంతో పోరాడి విజయం సాధించాలి

రాజంపేట, నవంబరు 27(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు జీవితంలో కష్టాలను, సవాళ్లను అధిగమించి ధైర్యంతో పోరాడి విజయం సాధించాలని ఇంపాక్ట్ ట్రైనర్ రమేష్ చైతన్య అన్నారు. బుధవారం రాజంపేట కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు సమస్యలనేవి ప్రతీ ఒక్కరికి ఉంటాయని కాని అవి మనం ఎలా స్వీకరిస్తామో అనే దానిపైన మన విజయం ఆధారపడి ఉంటుందని అంతేగాని భయపడి ఆత్మహత్యలకు పాల్పడితే ఇటు కన్న వారికి అటు సమాజానికి తీరని నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీవాణి పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు పంపిణీ

మద్నూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మద్నూర్ బాలుర గురుకుల పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతిలో మండల టాపర్‌గా వచ్చిన ఇద్దరు విద్యార్థులకు క్యాట్ రూట్ ఫౌండేషన్ వారు పది వేల చొప్పున నగదు బహుమతిని, ప్రశంసా పత్రాలను అందజేశారు. బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలకు చెందిన 2023-24 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ ఇద్దరు విద్యార్థులకు పిట్లంలో జరిగిన ఉపకార వేతనాల కార్యక్రమంలో జాతీయ రహదారి సంస్థ పీడీ వై.మాధవి చేతుల మీదుగా మనూరి మరుగేందర్, కుర్మ సాయి కిరణ్‌లు నగదు బహుమతిని, ప్రశంసా పత్రాలను అందుకున్నారని ప్రిన్సిపాల్ గంగాకిషోర్ తెలిపారు.

ప్రతిఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలి

• మాధవానంద స్వామిజీ


ధర్మ బోధన చేస్తున్న మాధవానంద స్వామిజీ

మద్నూర్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని మాధవానంద స్వామిజీ అన్నారు. మద్నూర్ మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో బుధవారం గ్రామస్థులకు, అయ్యప్ప స్వాములకు ధర్మ బోధన చేశారు. సనాతన ధర్మాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గుర్తు చేశారు. సనాతన ధర్మమంటే మన పూర్వీకులు ఆచరించిన ధర్మమే సనాతన ధర్మమని ఇంటికొచ్చిన వారిని ప్రేమ పూర్వకంగా పలకరించడం, తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, ప్రతిరోజూ దేవాలయానికి వెళ్లి పూజలు చేయడం సనాతన ధర్మానికి గుర్తు తెలిపారు. పూర్వీకులు నిర్మించిన ఆలయాలు సనాతన ధర్మానికి ప్రతీకలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావనను పెంపొందించుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న నాటి నుంచి భక్తి భావనను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. హిందూ ధర్మం అంటే మాతృదేవో భవ, పితృదే వోభవ ఆచార్య దేవోభవ, అతిథి దేవో భవ ఇది మన వేదాలు మనకు ఇచ్చిన గొప్ప సూక్తి అని గుర్తు చేశారు. భగవంతుని నామాన్ని గట్టిగా అనడానికి తల్లిదండ్రుల పేర్లను చెప్పుకోవడంలో వెనుక ఆడుతారో వారు భక్తికి అనర్హులని గుర్తు చేశారు. ప్రతిఒక్కరూ సనాతన భావం కోసం పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి హన్మాండ్లు, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
శాంతి	- దేవకి నందన వసుదేవ
దర్శన్	- జిబ్రా
ప్రియా 35	- అమరన్
ప్రియా 70	- మెకానిక్ రాకి

బాన్సువాడ	
మహేశ్వరి	- మెకానిక్ రాఖీ
వెంకటేశ్వర	- కేసీఆర్ (కేశవ చంద్ర రమావత్)

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	160	200	220
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

